క్లుప్తంగా

సిద్ధేశ్వరుడికి పూజలు



చెన్నారావుపేట : అశ్వియుజ పంచమిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ సిద్ధేశ్వరాయలంలో సోమవారం అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. తొలుత సిద్ధేశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించారు. పలువురు భక్తులు హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు బీఎం.శాస్త్రీ, సాయి శాస్త్రీ, గణేశ్ శాస్త్రీ, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని నాగుర్లపల్లిలో సినీ గేయ రచయిత కందికొండ యాదగిరి విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. యాదగిరి గుర్తుగా కుటుంబ సభ్యులు గ్రామంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. తొలుత యాదగిరి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు బత్తిన శ్రీనివాస్, నాయకులు కందికొండ రాజహంస తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



నర్సంపేట : పట్టణానికి చెందిన కుదురుపాక జగదీశ్ 28 ఫీట్ల కర్రతో పెన్ను తయారు చేసి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌కు అందించడంతోపాటు పలు జాతీయ అవార్డులు అందుకున్న క్రమంలో ఆయనను తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శాలువాతో సన్మానించారు. భవిష్యత్‌లో మరింత ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రాజేందర్, మండల అధ్యక్షుడు భానోతు లక్ష్మణ్ నాయక్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి..



వర్ధన్నపేట : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన చందర్‌ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, తదితరులు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ప్రజలకు అందుబాటులో ఉండి న్యాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎద్దు సత్యనారయణ, పోశాల వెంకన్న మరుపట్ల సాయికుమార్, మెరుగు రాజాలు, రమేశ్, మహేశ్, సంపత్, ఉపేందర్, రాములు, ప్రశాంత్ పాల్గొన్నారు.

యాదవ సంఘం కార్యవర్గం ఎన్నిక

ఖానాపురం : మండలంలోని మంగళవారిపేటలో యాదవ సంఘం కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా భూషబోయిన రాజు, ఉపాధ్యక్షుడుగా పోశబోయిన సతీశ్, ప్రధాన కార్యదర్శిగా బొల్లు మురళి, సహాయ కార్యదర్శిగా రాజన్న, కోశాధికారిగా కేతం రమేశ్, సలహాదార్లుగా పులిగిల్ల శ్రీశైలం, భూషబోయిన రవికుమార్, సభ్యులుగా చెన్నబోయిన వీరన్న, భూషబోయిన శ్రీను, పోసాని వీరన్న, బొల్లు కుమార్, ఎద్దు చిన్న మల్లేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కులసంఘం బాధ్యులు లింగయ్య, కొమురయ్య, నాగరాజు, దూడయ్య, తదితరులు పాల్గొన్నారు.

యువసేన యూత్ ..

చెన్నారావుపేట : మండలంలోని ఖాదర్‌పేటకు చెందిన యువసేన యూత్ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కూస రాజశేఖర్, ఉపాధ్యక్షుడుగా నల్ల గణేశ్, కార్యదర్శిగా కూస వెంకటేశ్, కోశాధికారిగా పెంతల రంజిత్, సలహాదార్లుగా ఎరుకల ప్రశాంత్, అరిగెల ప్రవీణ్, సభ్యులుగా కూస రాజేశ్, సింగిరెడ్డి సురేశ్, పెంతల ప్రవీణ్, కొనుకటి అఖిల్, వైనాల సందీప్, పెండ్లి శ్రావణ్, కృష్ణ, పెండ్లి రఘువరణ్ ఎన్నికయ్యారు.

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్ సోమవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పేదలు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉంటే సీఎంఆర్‌ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఎమ్మెల్యే మాధవరెడ్డి సహకారంతో మంజూరు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సునీల్, చెడిపాక రామస్వామి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా గుడుంబా తయారీ

● పట్టణంలో, పల్లెల్లోనూ తయారీ, విక్రయం

వర్ధన్నపేట : మండలంలో యథేచ్ఛగా గుడుంబా కేంద్రాలు కొనసాగుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలోనే కాకుండా పల్లెల్లోనూ తయారీ, విక్రయాలు జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు పట్టించుకోవడం లేదంటూ పలువురు బహిరంగంగానే మండిపడుతున్నారు.

మండలంలో కొద్ది రోజులుగా గుడుంబా తయారీ, విక్రయాలు భారీగా పెరిగినట్టు తెలుస్తోంది. వర్ధన్నపేట పట్టణంలోనే సుమారు 50కిపైగా గుడుంబా విక్రయ కేంద్రాలున్నట్లు అనధికార వర్గాల భోగట్టా. గుడుంబా తయారీకి వినియోగించే బెల్లం, పటిక లారీల్లో నేరుగా పల్లెల్లో దిగుమతి అవుతున్న పరిస్థితి కనపడుతోంది. సుమారు నాలుగు నెలలుగా ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించిన, కేసులు నమోదు చేసిన దాఖలాల్లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది మామూళ్లు తీసుకుంటూ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలకు బలం చేకూరుస్తోంది. ఎక్సైజ్ అధికారులు తయారీ, విక్రయదారులకు పరోక్షంగా సహకరిస్తున్నట్లు సమాచారం. మండలవ్యాప్తంగా సుమారు 200కుపైగా గుడుంబా విక్రయ కేంద్రాలున్నట్లు తెలిసింది. దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో గుడుంబా తయారీ భారీగా పెరిగిందని అర్థమవుతోంది. పల్లెల్లో ముఖ్యంగా యువకులు గుడుంబా బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారంటూ జనం ఆందోళనకు గురవుతున్నారు.



గుడుంబా తయారు చేస్తున్న దృశ్యం

కఠిన చర్యలు తప్పవు

గుడుంబా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు. మండలంలో తనిఖీ చేస్తాం. గుడుంబా తయారీ, విక్రయాలపై నిఘా పెంచుతాం. గ్రామాల్లో బెల్ట్‌షాపుల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాము. ప్రజలు సమాచారం అందించి సహకరించాలి. గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహిస్తాం.

-స్వరూప, సీఐ, ఎక్సైజ్ శాఖ

ఎక్కడ చూసినా గుడుంబా..



మండలంలో ఎక్కడ చూసినా గుడుంబా తయారీ, విక్రయాలు కనపడుతున్నాయి. పల్లెల్లో బెల్ట్ షాపులు భారీ సంఖ్యలో ఏర్పడ్డాయి. ప్రజలు ఇటీవల జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోలేదు.

-ఈరెల్లి శ్రీనివాస్, స్థానికుడు, వర్ధన్నపేట

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



నర్సంపేట : అన్నదానం చేస్తున్న పెద్ది స్వప్న



దుగ్గొండి : పూజ చేస్తున్న లలిత రమణారెడ్డి

సాక్షి నెట్‌వర్క్ : నర్సంపేటలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారి విగ్రహం వద్ద వేదపండితుడు నిశాంత్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం చండీ హోమం నిర్వహించారు. మాజీ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పూజలు నిర్వహించి కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, పుట్ట నిర్మల సాంబమూర్తి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చెన్నారావుపేట మండలంలోని ఎల్లాయగూడెంలో భక్తులు కుంకుమార్చన పూజ కార్యక్రమంను నిర్వహించారు. నెక్కొండలోని హనుమాన్ బజారులో అమ్మవారు శ్రీమహాలక్ష్మి అలంకరణలో దర్శణమిచ్చారు. అర్చకులు భవిశాస్త్రీ పర్యవేక్షణలో చండీహోమం చేశారు. తొలుత అమ్మవారి ఉపాసకులు దేవి సప్తశతి పారాయణం నిర్వహించారు. పర్వతగిరి మండలంలోని ఏనుగల్‌లో రెయిన్‌బో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుగ్గొండి మండలంలో అమ్మవారు దుర్గాదేవి లలితా త్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మల్లంపల్లిలో మాజీ సర్పంచ్ బైరి లలిత రమణారెడ్డి దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. నాచినపల్లి రామాలయంలో అర్చకుడు రమేశ్‌మూర్తి ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. దుగ్గొండి, తొగర్రాయి గ్రామాల్లో అన్నదానం చేశారు. ఖానాపురం, బుధరావుపేట, అశోక్‌నగర్ తదితర గ్రామాల్లో అమ్మవారు చండీమాతగా దర్శనమిచ్చారు.

విద్యార్థులు సెలవులను వినియోగించుకోవాలి



శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాస్

ఖానాపురం : విద్యార్థులు సెలవులను సైతం సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని ధర్మరావుపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు ఆరెల్లి శ్రీనివాస్ కోరారు. దసరా సెలవుల నేపథ్యంలో పాఠశాలలోని విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం 6 నుంచి 9 గంటల వరకు యోగా, చిత్రలేఖనం, జిమ్నాస్టిక్స్, తదితర అంశాల్లో ఆయన శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. దసరా సెలవుల సందర్భంగా ఈనెల 3 నుంచి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.

అభినందనల వెల్లువ

ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు బోధించడంతోపాటు సెలవుల్లోనూ ప్రతిరోజూ హనుమకొండ నుంచి పాఠశాలకు వచ్చి యోగాతోపాటు చిత్రలేఖనం, జిమ్నాస్టిక్ వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఎంబీబీఎస్ సీటు



నవీన్ సుస్మాస్వరాజ్

గీసుకొండ : మండలంలోని మచ్చాపూర్‌కు చెందిన బోడకుంట్ల నవీన్ (స్టేట్ 3331 ర్యాంకు)కు వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో, నమిండ్ల సుస్మాస్వరాజ్ (7067 ర్యాంకు) నారాయణపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ కోర్సులో సీటు సాధించారు. ఇటీవల విడుదల చేసిన నీట్ పరీక్ష ఫలితాల్లో వీరు మెరుగైన ర్యాంకులు సాధించి ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించడంపై గ్రామ ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ బోడకుంట్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాశ్, గ్రామ పెద్దలు నాగరాజు, రవికుమార్, రమేశ్, రాజలింగం, రవీందర్ తదితరులు వారిని అభినందించారు.

మెడిసిన్‌లో సీటు సాధించిన అక్షిత



దుగ్గొండి : మండలంలోని నాచినపల్లికి చెందిన పుచ్చకాయల అక్షిత మెడిసిన్‌లో సీటు సాధించింది. ఆమె నీట్‌లో 512 మార్కులు సాధించి రెండో విడతలో మహేశ్వర మెడికల్ కాలేజీలో సీటు దక్కించుకుంది.

పూలేను యువత ఆదర్శంగా తీసుకోవాలి



పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే

పర్వతగిరి : మహాత్మా జ్యోతిరావు పూలేను యువత ఆదర్శంగా తీసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మండలంలోని చింతనెక్కొండలో హితకారిణి సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే విగ్రహాన్ని సోమవారం ఆ సంఘం అధ్యక్షుడు గటిక మల్లయ్యతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం పూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు గటిక అజయ్‌కుమార్, గొర్రె దేవేందర్, పిన్నింటి అనిల్‌రావు, పల్లెపాటి రాంచందర్‌రావు, జాటోతు శ్రీనివాస్, ఓరుగంటి శ్రీనివాస్, దబ్బెట నర్సింహులు, బోనాల సాంబయ్య, పంజాల రమేశ్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ విజేందర్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి సంతాపం తెలిపారు.

కాంగ్రెస్‌లో వర్గ పోరు

మండలంలోని చింతనెక్కొండలో సోమవారం నిర్వహించిన జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వర్గపోరు చోటు చేసుకుంది. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఎదుట మాజీ ఏఎంసీ డైరెక్టర్ పల్లెపాటి శాంతి రతన్‌రావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావుల మధ్య రగడ తలెత్తింది. పార్టీలో ప్రాధాన్యత కల్పించడం లేదని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే ఎదుటే శాంతిరతన్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. శాంతిరతన్‌రావు, అనిల్‌రావు మధ్య కొంత వాగ్వాదం చోటు చేసుకుంది. మండలంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న వర్గపోరు చర్చనీయాంశంగా మారింది.

బీమా పథకాలతో కుటుంబాలకు రక్షణ

గీసుకొండ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి జీవన జ్యోతి, జీవన్ సురక్ష, తదితర పథకాలతో కుటుంబాలకు రక్షణ లభిస్తుందని ఫైనాన్స్ లిటరసీ జిల్లా కోఆర్డినేటర్ టి.భాస్కర్ తెలిపారు. మండలంలోని కొమ్మాల యూనియన్ బ్యాంకు పరిధిలోని నందనాయక్‌తండాలో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు బ్యాంకులో ఖాతా తీసుకుని బీమా పథకాల్లో చేరాలని సూచించారు. తద్వారా కుటుంబాలకు రక్షణ కల్పించవచ్చని చెప్పారు. ఆడ పిల్లలను జీవన్ సుఖన్య పథకంలో చేర్చాలని, బ్యాంకు ఖాతాను లావాదేవీలతో వినియోగించాలని సూచించారు. అనంతరం మేనేజర్ సర్వేశం మాట్లాడారు. లబ్ధిదారులు రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో బ్యాంకు గోల్డ్ అప్రైజర్ బ్రహ్మచారి, ఫైనాన్స్ లిటరసీ మండల కోఆర్డినేటర్లు శ్రీకాంత్, మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

కాంగ్రెస్‌లో చేరిక



పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండకు చెందిన పలువురు బీజేపీ, బీఆర్‌ఎస్ శ్రేణులు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో కాంగ్రెస్‌లో సోమవారం చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే నాగరాజు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు సకాలంలో ఏర్పాట్లు

దుగ్గొండి : మండలంలో సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహణకు సకాలంలో ఏర్పాటు పూర్తి చేయనున్నట్టు ఎంపీఓ శ్రీధర్ గౌడ్ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ నిమజ్జనం కోసం ఏర్పాట్లు సోమవారం చేపట్టారు. ఊరి చివర చెరువుల వద్ద బతుకమ్మ ఆడుకునేలా భూమిని చదును చేసే పని మొదలుపెట్టారు. నాచినపల్లి ఈదులచెరువు వద్ద ఏర్పాట్లను ఎంపీఓ శ్రీధర్ పరిశీలించారు. డోజర్‌తో భూమిని చదును చేయించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడారు. నీటిలో బతుకమ్మను నిమజ్జనం చేయడానికి తాత్కాలిక మెట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కు చెప్పారు. సద్దుల బతుకమ్మను ఆనందంగా నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, నాయకులు భరత్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మాదాసి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీఓ శ్రీధర్

సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి



సభ్యత్వాన్ని నమోదు చేస్తున్న నాయకులు

వర్ధన్నపేట : బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని ఆ పార్టీ సభ్యత్వ నమోదు జిల్లా ఇన్‌చార్జ్ కుసుమ సతీశ్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ల్యాబర్తిలో మండల సభ్యత్వ ప్రముఖ్ పంజా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సతీశ్, రఘునాథ్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం పదేళ్లుగా ప్రపంచ దేశాలకు దీటుగా భారత్‌ను అభివృద్ధి పథాన నడిపిస్తోందని తెలిపారు. ప్రధాని మోదీ అనేక పథకాలు, కార్యక్రమాలు చేపడుతూ అన్ని వర్గాల ప్రజలకూ అండగా నిలుస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై పేదలకు అవగాహన కల్పించాలని సూచించారు. తద్వారా పార్టీ సభ్యత్వాన్ని క్రియాశీలకంగా చేపట్టాలని కోరారు. సమావేశంలో నాయకులు మహేందర్‌రెడ్డి, జడ సతీశ్, బూడిద రమేశ్, చంద్రమౌళి, కిషన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

చెన్నారావుపేట : చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన ఘటన సూరిపల్లిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కాయిత సతీశ్ (48) ఈనెల 5న తన ఇంటి ముందు జారి పడి గాయాల పాలయ్యాడు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాజేశ్‌రెడ్డి తెలిపారు.

సమాజంలో స్త్రీ, పురుషులు సమానం



సమావేశంలో మాట్లాడుతున్న కవిరాజ్

సంగెం : సమాజంలో స్త్రీ, పురుషులు సమానమని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్ అన్నారు. ఆ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మండలంలోని గవిచర్లలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆడ, మగ అనే బేధం లేకుండా లింగ సమానత్వం కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని ఆకాంక్షించారు. మహిళలు, ఆడపిల్లలపై హింసను నివారించేలా అవగాహన పెంచుకోవాలని చెప్పారు. గృహహింస, వరకట్న వేదింపులు, నిర్భయ, లైంగిక వేదింపులు, బాల్యవివాహాలు, భ్రూణహత్య, మానవ అక్రమ రవాణ వంటి వాటిపై చైతన్యం కీలకమని చెప్పారు. గ్రామ రక్షక సంఘాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సదస్సులో ట్రెనింగ్ కోఆర్డినేటర్ ఇందిర, సిబ్బంది వాణి, అక్తర్, మహబుబ్ పాషా, శరత్‌కుమార్, మహిళ సంఘాల నాయకులు హేమలత, సంధ్య, జ్యోతి, రజిత పాల్గొన్నారు.

పథకాలు అర్హులకు అందాలి

ఖానాపురం : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందాలని కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వల్లె శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఆ దిశగా పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో పని చేయాలని ఆయన కోరారు. మండలంలోని ధర్మరావుపేట సోమవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. గాలి దేవేందర్‌పై సస్పెన్షన్ ఎత్తి వేసినట్లు చెప్పారు. సమావేశంలో నాయకులు విజాకర్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజు, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

రాయపర్తి : మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన పిట్టల శ్యామల, చెట్టే లచ్చమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలకు సోల్జర్ యూత్ అసోసియేషన్ బాధ్యులు సోమవారం బియ్యం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాలను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నందనబోయిన సాంబశివ, నాయకులు నందనబోయిన ప్రవీణ్, మునిగెల శ్రీకాంత్, నందనబోయిన రాజు, నందనబోయిన సోమరాజు, నందనబోయిన సాంబశివ, అబ్బరబోయిన మహేశ్, మునిగెల వంశీ, నందనబోయిన ప్రభు, విక్కీ, పొన్నెబోయిన రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ఖానాపురం : రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన ఖానాపురం శివారులో సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని బుధరావుపేటకు చెందిన నాసం వేణు ద్విచక్ర వాహనంపై నర్సంపేటకు వెళ్తుండగా ఖానాపురం శివారులో మహబూబాబాద్ వైపు నుంచి వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో వేణు కాలు నుజ్జునుజ్జు కాగా ఆయన్ను చికిత్స నిమిత్తం నర్సంపేట ఆస్పత్రికి తరలించగా అనంతరం ఎంజీఎంకు తరలించారు.

జీపీగా గుర్తించాలని వినతి

పర్వతగిరి : మండలంలోని లింగంపల్లిని గ్రామ పంచాయతీగా గుర్తించాలని కోరుతూ తీర్మానం చేసి ఏనుగల్ పంచాయతీ కార్యదర్శికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. 900 మంది జనాభాలో 530 మంది ఓటర్లు ఉన్న క్రమంలో లింగంపల్లిని పంచాయతీగా గుర్తిస్తే మరింత సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. గ్రామ పంచాయతీ, వెటర్నరీ, ఆరోగ్య ఉపకేంద్రం, గ్రంథాలయ, తదితర కార్యాలయాలు దూరంగా ఉండడంతో పరిపాలన పరమైన, ఇతర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. తీర్మానాన్ని కలెక్టర్‌కు పంపించాలని కార్యదర్శిని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అరిగెల రామకృష్ణ, మాసాని రవీందర్, మాసాని భాస్కర్, మాసాని సుధాకర్, మాసిని కమలహాసన్, చీర మహేందర్, స్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల అపహరణ

గీసుకొండ : మండలంలోని చంద్రయ్యపల్లిలో పల్లికొండ నర్సయ్య, అశోక్, బోయిని రాజు, యర్లంశెట్టి యాకయ్యలకు చెందిన నాలుగు గొర్రెలను దొంగలు ఆదివారం రాత్రి అపహరించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నర్సంపేట : హైదరాబాద్‌లో ఈనెల 20న తలపెట్టిన విలీన సభ వాల్‌పోస్టర్లను స్థానిక ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు రాజేందర్, వీరారెడ్డి, శ్యామ్, శేఖర్, రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి పాణి, నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రాయపర్తి : మండలంలోని పోతిరెడ్డిపల్లిలో ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు పనులు ప్రారంభించినట్టు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నివాళి

నర్సంపేట : పట్టణంలోని 22వ డివిజన్‌కు చెందిన పోషాల హరికృష్ణగౌడ్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా అతడి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు తోకల శ్రీనివాస్, వేముల శ్రీధర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

'టఫ్' రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సాంబరావు



నల్లబెల్లి : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని లెంకాలపల్లికి చెందిన మలిదశ ఉద్యమకారుడు ఆకుల సాంబరావును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో సాంబరావు మాట్లాడారు. ఉద్యమకారుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

నర్సంపేట రూరల్ : పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఆరుగురిని అరెస్ట్ చేసి రూ.6,440 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రవికుమార్ కథనం ప్రకారం.. నర్సంపేటలోని శాంతినగర్‌లో వీరసారపు కాంతమ్మ ఇంటి వద్ద కొందరు పేకాడుతుండగా పోలీసులు దాడి చేసి చెన్నారపు మహేందర్, నాతి సదానందం, రేకుల అనిల్, నాసు రాకేశ్, కోట రమేశ్, కాంతమ్మలను అదుపులోకి తీసుకుని నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు.

పరామర్శ

రాయపర్తి : మండల కేంద్రానికి చెందిన ఆవుల కేతమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు పరామర్శించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, మండల ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య, యూత్ మండల అధ్యక్షుడు మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా పట్టా.. చర్యలు తీసుకోవాలి

చెన్నారావుపేట : మండలంలోని లింగగిరి గ్రామంలోని ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న సముద్రాల సుదర్శనాచార్యులుపై చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్‌లు మాదారపు భాస్కర్, బొమ్మనపల్లి గణేశ్, మాదారపు చంద్రయ్య, ఎంపీటీసీలు బూడిద పెద్ద వెంకన్న, పర్కాల లక్ష్మీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సుదర్శనాచార్యులుకు 18 గుంటల భూమి మాత్రమే ఉండగా సర్వే నంబర్ (302/1/3), 305/1, 305/2, 305/3, 305/4, 305/5, 311/1, 311/2లలో (700 ఖాతా నంబర్)లో 4.9 ఎకరాలకు పట్టా చేయించుకున్నాడని తెలిపారు. అక్రమంగా రైతుబంధు తీసుకుంటూ ప్రభుత్వాన్ని మోసగిస్తున్నాడని చెప్పారు. వెంటనే సర్వే చేసి అదనంగా నమోదైన ప్రభుత్వ భూమిని కాపాడాలని, అక్రమ పట్టాను రద్దు చేయాలని, సుదర్శనాచార్యులుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మాజీ ఉపసర్పంచ్ మల్లం సాగర్, బూడిదె వెంకన్న, అనుముల శ్రీనివాస్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.